# సీజనల్ వ్యాధులు ప్రభల కుండా బ్లీచింగ్ చల్లించే కార్యక్రమం చేపట్టిన


## మాజీ కాంగ్రెస్ మండలం ఉపాధ్యక్షులు

### -ఇటీవల కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో సరిఐనా డ్రైనేజ్ లు లేక, -గ్రామాల్లో పేరుకుపోయిన వర్షపు నీరు గుంతల లో మురుగు నిరుగా మారి, వాటి పైన దోమలు చేరి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా



కల్లూరు -ప్రభాత సూర్యుడు: ముందు జాగర్త గా పేరువంచ గ్రామం పంచాయితీ లో బ్లీచింగ్ చల్లే కార్యక్రమం చేపట్టిన కల్లూరు మండల మాజీ కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షులు కిసర శ్రీనివాస్ రెడ్డి.అలాగే పంచాయతీ లో నిధులు లేకపోయినా మట్టా రాఘమాయి దయనంద్ ప్రోద్ బలం తో కిసర శ్రీనివాసరెడ్డి సొంత డబ్బులు పెట్టుబడి పెట్టి గ్రామం లో త్రాగు మరియు వాడుక నీటి అవసరాలు తీర్చారు. అలాగే పేరువం చ గ్రామం లో రోడ్లు డ్రైనేజి, మురికి నీళ్లు నిలిచిన ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు ఈ కార్యక్రమం లో పంచాయితీ సిబ్బంది తో పాటు పేరువంచ గ్రామ పంచాయితీ లో గల సత్తుపల్లి నియోజకవర్గం మట్టా రాఘమాయి దయానంద్ అభిమానులు స్వచ్ఛంధం గా ఈ కార్యక్రమం లో పాల్గొని బ్లీచింగ్ పౌడర్ చల్లించే కార్యక్రమం విజయవంతం చేసినారు ఈ కార్యక్రమం లో కిసర రవి, గుమ్మా సతీష్, మెంతుల అనిల్, గుమ్మా పుల్లారావు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# శుభకార్యాలు, విహారయాత్రలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులు




**కల్లూరు– ప్రభాత సూర్యుడు:** ప్రయాణికుల అవసరాల దృష్ట్యా ఖమ్మం రూట్లో మూడు డీలక్స్ బస్సులు ప్రారంభం. సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి గారు వెల్లడి. వివాహాది శుభకార్యాలకు, పిక్నిక్లు, విహారయాత్రలకు మరి ఏ ఇతర అవసరాల కైనా అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులు ఇవ్వనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు .రాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం కల్లూరు బస్టాండ్ ను సందర్శించిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఖమ్మం రోడ్ లో మూడు డీలక్స్ బస్సులను అదనంగా నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు గిఫ్ట్ బాక్సులు ఏర్పాటు చేశామని మహిళా ప్రయాణికులు తమ ప్రయాణం పూర్తయిన తర్వాత టికెట్టు వెనక ఫోన్ నెంబర్ రాసి బాక్సులు వేసినట్లయితే ప్రతి 15 రోజులకు ఒకసారి లక్కీ డ్రా తీసి బహుమతులు అందించనున్నట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలో సత్తుపల్లి, వి యం బంజర, అశ్వరావుపేట బస్టాండ్లలో ఖాళీగా ఉన్న షాపులకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆగస్టు 7తో టెండర్ల ప్రక్రియ ముగుస్తుందని, ఆసక్తి కలిగిన వారు టెండర్ల లో పాల్గొనవచ్చునని అన్నారు. శ్రావణమాసంలో మంచి ముహూర్తాలు ఉన్నందున పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులను సైతం అద్దె ప్రాతిపదికన అందించనున్నట్లు కావలసినవారు ముందుగా బుక్ చేసుకోవచ్చు అని ఆమె వివరించారు. ఆగస్టు 1వ తేదీన కల్లూరు బస్టాండ్ లో జరుగు వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటే ప్రదేశాన్ని కల్లూరు గ్రామపంచాయతీ ఈవో నాగేశ్వరరావు గారితో కలిసి పరిశీలించారు. ప్రయాణికులు, ప్రజలు గమనించి ఆర్టీసీని ఆదరించాలని సుఖవంతమైన, సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని ఆమె ఈ సందర్భంగా ప్రయాణికులకు సూచించారు.

# సెంట్రల్ బోలే వార్డ్ సమస్యకు పరిష్కారమే లేదా!



**పులివెందల,(ప్రభాత సూర్యుడు)** :పులివెందుల పట్టణ సుందరీకరణ లో భాగంగా పట్టణ ప్రధాన రహదారిలో నిర్మించినటువంటి సెంట్రల్ బోలే వార్డు సమస్యకు పరిష్కారమే లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చిన్నపాటి వర్షానికి సెంట్రల్ బోలే వార్డులో నీరు నిలువ ఉండి వాహనదారులతో పాటు ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. బోలె వార్డ్ నిర్మాణంలో వాన నీరు నిలవకుండా తగిన సూచనలు సలహాలు ఇంజనీరింగ్ వ్యవస్థ ఇచ్చి ఉంటే వర్షపు నీరు నిలబడేది కాదని ప్రజలు పేర్కొంటున్నారు. సెంట్రల్ బోలే వార్డు నిర్మాణంలో అసలు ఇంజనీరింగ్ వ్యవస్థతో పని చేయించారా లేక మేస్త్రీలతో చేయించారా అన్న సందేహాలు కలుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. మామూళ్ల మత్తులో ఇంజనీర్లు జోగడం వల్లనే కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన ప్రజలు ఇబ్బందులు పడక తప్పలేదని వాపోతున్నారు. కనీసం ప్రస్తుత ప్రభుత్వంలోనైనా నాయకులు అధికారులు సెంట్రల్ బోలే వార్డుపై దృష్టి సారించి శాశ్వత పరిష్కారాన్ని చూపాలని ప్రజలు కోరుతున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపకపోతే వర్షం పడిన ప్రతిసారి మున్సిపల్ సిబ్బంది ట్యాంకర్లు తెచ్చి నీటిని ఇతర ప్రాంతాలకు తరలించాల్సి వస్తుందని ఇలా ఎన్ని రోజులు చేస్తారని ప్రజలు అంటున్నారు. ఉన్నతాధికారులు దీనిపై తక్షణ జోక్యం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మహిళా మార్ట్ అవకతవకలపై విచారణ జరిపిస్తాం

## "25 లక్షల రూపాయల దాకా గోల్ మాల్ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి"



పులివెందుల, **(ప్రభాత సూర్యుడు)** : పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఉన్న మహిళ మార్ట్ అవకతవకలపై విచారణ జరిపిస్తామని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మహిళా మార్ట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా మార్ట్ లో సుమారు 15 నుండి 25 లక్షల రూపాయలు మోసం జరిగిందన్నారు. మార్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు ఆడిట్ ఎందుకు జరగలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. ఇటువంటి వాటిపై ఆడిట్ కచ్చితంగా ఉండాలని ఆయన సూచించారు. వీటిపై విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. తక్షణమే మహిళా మార్ట్ పేరును చంద్రన్న మహిళ మార్టుగా పేరు మార్చాలని ఆయన సూచించారు. మహిళ మార్ట్ లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అలాగే జగనన్న హౌసింగ్ కాలనీలో లబ్ధిదారులు చెల్లించిన 9 కోట్ల రూపాయలు ఏమయ్యాయని ఇప్పటికే జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టారని, ఎన్ని ఇండ్లు పూర్తయ్యాయి, ఎన్ని ఇల్లు పూర్తికాలేదనే వివరాలు అధికారులు ఇవ్వడం లేదన్నారు. ఈరోజు మున్సిపల్ మీటింగును ఎందుకు వాయిదా వేశారని ఆయన ప్రశ్నించారు. ఎప్పుడు కౌన్సిల్ మీటింగ్ పెట్టినా నేను హాజరై పులివెందులలో జరిగిన అవినీతిని ప్రశ్నిస్తానన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ను కలిసి ఆయనతో పట్టణ నీటి సరఫరా గురించి చర్చించారు. ప్రస్తుతం పట్టణంలో సరిగా నీటి సరఫరాలేదని అలాగే పారిశుధ్య లోపం ఉందని అలాగే సెంట్రల్ బోలే వార్డు లో వర్షపు నీరు నిలువ గురించి కమిషనర్ తో చర్చించారు. దీనితోపాటు మున్సిపాలిటీలో ఉన్న విద్యుత్ బకాయిల గురించి చర్చించారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కమిషనర్ రమణారెడ్డి కి సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు మైసూరా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మొగిలి రామసుబ్బమ్మ నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు

## "నేత్రదానానికి వయసు పరిమితం కాదు - నేత్రదానం చేయాలన్న సంకల్పం చాలు"



వేంపల్లి, **(ప్రభాత సూర్యుడు)** : వేంపల్లి లోని బొడ్డు చావిడి వీధి కి చెందిన మొగిలి రామ సుబ్బమ్మ (93 సంవత్సరాలు) మృతి చెందడంతో ఆమె కుమారులు రామబ్రహ్మం, వీర బ్రహ్మం, రవీంద్ర బాబు, కుమార్తె లు వీరమ్మ, ఈశ్వరమ్మ, వీర కుమారి, వీర శోభ, విజయలక్ష్మి, కోడళ్ళు ధనలక్ష్మి, కమలాదేవి, అల్లుళ్ళు పద్మనాభ రావు, కుమార్, చంద్రశేఖర్ లు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి స్వగృహం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానం చేసేందుకు వయసు పరిమితం కాదు అని, ఏ వయసులో మరణించిన ఆ కుటుంబం లోని కుటుంబ సభ్యులు నేత్రదానం చేయాలన్న సంకల్పం ఉంటే చాలు అని వెంటనే 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే కార్నియా లను సేకరించి అంధత్వం తో బాధ పడుతున్న వారికీ అమర్చి వారికి చూపు ఇవ్వడం తో పాటు మనిషి మరణం తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూసే బృహత్కార్యం మనిషికి దేవుడు ఇచ్చిన గొప్ప వరం గా భావించి ప్రతి కుటుంబం నేత్రదానాన్ని కుటుంబ సంప్రదాయం గా భావించి అందరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి విలేకరుల సమావేశం





**శా మీర్ పేట్, (ప్రభాత సూర్యుడు) :** శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నాలయం దేవాలయంలో జరిగిన చోరీ కేసు వారం రోజుల వ్యవధిలో చాకచక్యంగా వ్యవహరించి కేసును పోలీసులు చేదించారు. మంగళవారం శామీర్ పేట్ పోలీస్ స్టేషన్లో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. శామీర్ పేట్ మండలం అలియాబాద్ చౌరస్తా లో ని రత్నాలయం దేవాలయంలో ఈ నెల 24న ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారని దేవాలయ చైర్మన్ వెంకటేష్ గుప్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన శామీర్ పేట్ పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో మేడ్చల్ ప్రాంతానికి చెందిన ఇద్దరు, ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన ఒకరినీ అరెస్టు చేయగా మరొకరు పరారీలో ఉన్నారని తెలిపారు. వీరు గతంలో మేడ్చల్ , శామీర్ పేట్ ,జీనోమ్ వ్యాలీ, పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో పలు దేవాలయాలలో దొంగతనం చేశారు.వారి వద్దనుండి,70లక్షల విలువైన బంగారం, వెండి, కాంస్య విగ్రహాలతో పాటు రూ, 80వేల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, 4సెల్ ఫోన్లు చోరీ సొత్తును రికవరీ చేసినట్టు డీసిపి కోటిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో పెట్ బషీరాబాద్ ఏసిపి రాములు . శామీర్ పేట్ సిఐ శ్రీనాథ్.శామీర్ పేట్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు. సిసిఎస్ ఇన్స్పెక్టర్ నర్సింలు. సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాలానగర్ రాజు. ఎస్సైలు హారిక. మునీందర్ పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట

## వైద్యాధికారి ప్రవీణ్



**సోమల,(ప్రభాత సూర్యుడు)** :పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపెట్టవేస్తుందని వైద్యాధికారి ప్రవీణ్ అన్నారు. సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ పాయలగుట్టలో మంగళవారం సోమల పిహెచ్సి వైద్యాధికారులు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్, సి హెచ్ ఓ అమర్నాథ్ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి పరిసరాలను పరిశీలించారు. ఇంటి చుట్టుపక్కల ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అంటువ్యాధులు సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఆర్డీవో కార్యాలయం ఎదుట స్కీం వర్కర్ల ధర్నా : సీఐటీయూ

**శ్రీకాళహస్తి,(ప్రభాత సూర్యుడు) :** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట బుధవారం ఉదయం 10:30 గంటలకు సిఐటియు అనుబంధ సంఘాల స్కీం వర్కర్లు అధికార, రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టనున్నారని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఒకలా.. అధికారంలో మరోలా వ్యవహరిస్తున్న కూటమినేతల తీరు తీవ్ర ఆక్షేపణీయమని తెలిపారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న స్కీమ్ వర్కర్ల గళాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించేలా మీడియా మద్దతు కావాలని ఆయన కోరారు.

